తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
26 ఫిబ్రవరి 2025
పేజీలు : 08
Follow :

ఆల్ ది బెస్ట్

# ఇది పరీక్షా సమయం



## పకడ్బందీగా టెన్త్ ఇంటర్ పరీక్షలు

### పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

- తాగునీరు మెడికల్ క్యాంప్ ఏర్పాటు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 (జనం సాక్షి ):** 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ, త్రాగునీరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరమ్మత్తులు, ఉపాది హామీ పథకం అమలు, వసతి గృహాల తనిఖీ, ధరణి అంశాలపై మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఎంపిడిఓ లతోసమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలన్నారు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచేందుకు పోలీస్ స్టేషన్ల గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించ కూడదని ఆయన అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

లోపలి పేజిలో

*పహాని స్కానింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయాల్లో 2000-2015 సంవత్సరం మధ్యలో వున్న ప్రతి పహానినీ గ్రామాల వారీగా స్కాన్ చేయాలని చేయాలన్నారు.వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అవసరం మేరకు బోర్లు, మోటార్ల మరమ్మత్తులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.*





## జల్సాల కోసం సెల్‌ఫోన్‌ల దొంగతనం

**హయత్ నగర్, ఫిబ్రవరి 25 జనం సాక్షి**
హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్ దొంగతనాలు చేస్తున్న మైనర్ బాలున్ని అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీ కి పంపించమాని హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపారు. నిందితుడు, అతని ఫ్రెండు, అతని అన్న చందు సహకారంతో బస్టాండ్, రద్దీ ప్రదేశాలు, కూరగాయల మార్కెట్ల లలో సెల్ ఫోన్లు దొంగలించి వాటిని తక్కువ ధరకు అమ్ముకొని జల్సాలు చేస్తుంటారు. నిందితున్నుండి 63 రకాల స్మార్ట్ ఫోన్లు, 8 రకాల అస్మా బేసిక్ ఫోన్లను రికవరీ చేసి, బాలు నిందితున్ని కోర్టులో హాజరు పరచామని నాగరాజ్ గౌడ్ తెలిపారు.

## శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ప్రజలకు స్వచ్ఛమైన హలీం వంటకాన్ని అందించండి






## ప్రమాదకరంగా మూల మలుపులు.. సూచిక బోర్డులు లేవాయే!

**బొంరాస్ పేట, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):**
హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారి నుండి మండల కేంద్రానికి నిత్యం వివిధ పనుల నిమిత్తం వాహనాల్లో ప్రజలు రాకపోకలు సాగిస్తూ ఉంటారు.ఇదే రోడ్డులో కల్వర్టు సమీపంలో మూలమలుపులు ప్రమాద గంటికలుగా మారాయి.ఎలాంటి సూచిక బోర్డులు లేక పోవడంతో వాహనదారులు రాత్రిపూట ఇబ్బందులు పడుతున్నారు. కల్వర్టుకు ఇరువైపులా ఎలాంటి రక్షణ గోడలు లేకపోవడంతో వాహనదారులు అదుపుతప్పి కాలువలో పడే ప్రమాదము పొంచి ఉంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని,కల్వర్టు సమీపంలో ప్రమాద హెచ్చరికల బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీకి ఎన్నికైన వారికి సర్టిఫికేట్లు ప్రధానం



## విద్యతోపాటు నైతిక విలువలు నేర్పించాలి

### మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్




**జవహర్ నగర్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :**
మున్సిపల్ కార్పొరేషన్ విద్యతోపాటు విద్యార్థులకు విలువలు నైతిక సూత్రాలు నేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలోనే చదివే చిన్నారులు ఉన్నత స్థానాల్లో నిలుస్తున్నారని తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ అజముద్దీన్ ఆధ్వర్యం లో మంగళవారం పాఠశాల



## నేడు మహాశివరాత్రి.. ముస్తాబైన శివాలయాలు

**బొంరాస్ పేట, (జనం సాక్షి):**
మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి పరమేశ్వర దేవాలయం, మండల కేంద్రంలోని సంగమేశ్వర ఆలయం, బురాన్ పూర్, ఏర్పుమళ్ళ, దుద్యాల మండలం ఆలేడు గ్రామంలోని బండ రామలింగేశ్వర స్వామి ఆలయం బుధవారం నిర్వహించే మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు ముస్తాబయ్యాయి. ఆలేడు గ్రామంలో పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆయా ఆలయాలకు భక్తులు పోటెత్తనున్నారు.

# పరీక్షలు రాసి కళాశాలకు మంచి పేరు తేవాలి

## మోమిన్ పేట ఏఎస్ఐ పుండరీకం



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** మోమిన్ పేట జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థినులకు పరీక్షల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఏఎస్ఐ పుండరీకం హాజరయ్యారు. బాల్య వివాహాలు చేయడానికి ప్రయత్నిస్తే విద్యార్థినీలు విద్యార్థులు సమాచారం ఇవ్వాలని సూచించారు. మోమిన్ పేట జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థినులకు వీడ్కోలు సమావేశంలోమంగళవారంమోమిన్ పేట పోలీస్ సిబ్బంది తో నిర్వహించారు. నేటి ప్రస్తుతం కాలంలో అమ్మాయిలు ప్రతీ రంగంలో మహిళలు ప్రతిభ కనబరుస్తున్నారు. విద్యార్థులు శ్రద్ధతో కష్టపడి చదువులో ఉన్నత పదవులు పొందాలని సూచించినారు. సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల, ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ మీ తల్లిదండ్రులు గాని మీ అన్న, అక్కలు గాని సైబర్ నేరాల లో డబ్బులు కోల్పోయినచో ఎక్కడ ఉన్నా కూడా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ (1930 ) కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలపాలని సూచించినారు. మరియు ఆడవాళ్ళ ఫోటోలతో మరియు పోలీసు అధికారుల ఫోటోలతో వీడియో కాల్స్ వచ్చినచో వాటిని మాట్లాడవద్దు అని సూచించినారు. మరియు అపరిచిత వ్యక్తులకు ఆడవారు తమ వ్యక్తిగత ఫోన్ నెంబర్లు ఇవ్వవద్దని సూచించారు, ఆడపిల్లలు, విద్యార్థులు ఏ సమయంలోనైనా పోకిరీలు వేధించినచో డయల్ 100 కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినచో వెంటనే పోలీసు వారు స్పందిస్తారని తెలిపినారు. స్మార్ట్ ఫోన్లలో ఆన్లైన్ గేమ్ కానీ, లూడో గేమ్ కానీ, అనవసరమైన వాటిని చూసి, చదువుకునే అమూల్యమైన సమయాన్ని వృథా చేయవద్దని సూచించినారు. ఎవరు కూడా ఆత్మహత్యలకు పాల్పడవద్దు అని సూచించారు. బాల్య వివాహాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మీకు తెలిసినచో సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించినారు. ఆన్ లైను లోన్ ఇస్తామని, మీకు బహుమతులు వచ్చాయని వచ్చే ఫోన్ కాల్స్ వల్ల అప్రమత్తంగా ఉండాలని మీ తల్లిదండ్రులకు బంధువులకు మీరు తెలపాలని సూచించారు, స్మార్ట్ ఫోన్ల నుండి మీరు వీలైనంత దూరంగా ఉంచాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో మోమిన్పేట మహిళా పోలీసు హెడ్ కానిస్టేబుల్ నాగమ్మ, మహిళా పోలీసు కానిస్టేబుల్ మాధవి కానిస్టేబుల్స్ శ్రీనివాస్, మహేందర్ పాల్గోన్నారు. మరియు జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆశీర్వాద కళాశాల బోధన సిబ్బంది లలిత కమలాకర్ రెడ్డి ప్రదీప్ నర్సింహ వినోద పాల్గొన్నారు

# వ్యక్తి అదృశ్యం... కేసు నమోదు



**యాచారం, (జనం సాక్షి):** జీవనోపాధి కోసం మేస్త్రి పని నిమిత్తం వచ్చిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు.మంగళవారం హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ ఎస్సై తేజంరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని ప్రకాశం జిల్లా, తారులు వాడు మండలం, గొల్లపల్లె గ్రామానికి చెందిన వేసపోగు యేసు రత్నం (40) వృత్తి రీత్యా మేస్త్రి పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఈ క్రమంలో యేసు రత్నం గత రెండు నెలల క్రితం మండల పరిధిలోని తాడిపర్తికి మేస్త్రి పని కోసం వచ్చాడు. గత ఏడాది డిసెంబర్ లో యేసు రత్నం తల్లి అనారోగ్యం బారిన పడడంతో తల్లిని చూసి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఇంట్లో నుంచి వెళ్లినప్పటి నుంచి కుటుంబ సభ్యులకు ఎవరికీ కనబడడం లేదని పైగా తనకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తుందని దీంతో తెలిసిన అన్నిచోట్ల ఎంత గాలించినా యేసురత్నం దొరకకపోవడంతో ఆయన భార్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. యేసు రత్నం ఆచూకీ తెలిసిన వారు 8712662726 హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పీఎస్, 8712662725 ఎస్సై హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ, 8712662724 ఎస్హెచ్ఓ హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పిఎస్ నెంబర్లలో తెలపాలని సూచించారు.

# కెపిహెచ్బి కాలని నూతన సిఐకి శుభాకాంక్షలు తెలిపిన కూన సత్యం గౌడ్



**కూకట్ పల్లి, (జనంసాక్షి ):** కెపిహెచ్బి కాలని నూతన సిఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన సత్యంగౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చంతో శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ కెపిహెచ్బి కాలని పిఎస్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడటంలో సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూన సాయితేజగౌడ్ పాల్గొన్నారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అన్న ప్రసాద వితరణ

**శామీర్ పేట (జనం సాక్షి ) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం తరపున గౌడ సంఘం ఆధ్వర్యంలో, అలాగే శామీర్ పేట గ్రామానికి చెందిన దొంతర బోయిన హన్వికశ్రీ జన్మదినం సందర్భంగా వారి తల్లిదండ్రులు దొంతర బోయిన కార్తీక్వర్షిత దంపతులు, అలాగే కూకట్ పల్లి కి చెందిన బి వీరేష్ విజయ మహేశ్వరి దంపతులు, వారి కుటుం బ సభ్యులు సాయి తేజస్విని, సాయి చరణ్లు అన్నదానానికి నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతి నిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# బంధువుల ఇంటికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదం

## ఇద్దరు మృతి, ఒకరికి గాయాలు





**కీసర, ఫిబ్రవరి 25(జనం సాక్షి):** బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమా దం జరిగింది. బైక్ను కారు దీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటన కీసర కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని చీర్యాల్ సర్వీస్ రోడ్ ఓఆర్ఆర్ వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడూరు చంద్ర శేఖర్ (32), అతడి తమ్ముడు మత్స్యగిరి(27), అతడి అల్లుడు శ్రీను(17) బైక్పై కీసర గ్రామంలోని తమ బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి యాద్గార్పల్లి మీదుగా ఇంటికి తిరిగి వెళుతున్నారు. ఈ క్రమంలో చీర్యాల్ సర్వీస్ రోడ్ ఓఆర్ఆర్ వద్ద అతివేగంతో ఎదురుగా వచ్చిన కారు బైక్ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందగా.. మత్స్యగిరి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ప్రస్తుతం శ్రీను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకొని నిందితులను అదుపులోకి తీసున్నారు.




# ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీయే లక్ష్యం

## నాగారం మున్సిపాలిటీ కమిషనర్ భాస్కర్ రెడ్డి

**కీసర, ఫిబ్రవరి 25(జనం సాక్షి):** ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి పర్యావరణాన్ని రక్షించాలని నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాగారం పురపాలక సంఘం కమిషన్ అధ్వర్యంలో ఎంవైఆర్ ఫంక్షన్ హాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ స్వచ్ఛసర్వేక్షన్ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యి చెత్త, ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీయే లక్ష్యంగా ప్రజలందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ ప్రతి పౌరుడు సామజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా భూమిలో కలిసి పోయే ప్లేట్స్, మట్టి పాత్రలు, పేపర్, క్లాత్ బ్యాగ్స్, స్టీల్ ప్లేట్స్ వాడుతూ ప్రతి ఒక్కరి బాధ్యతగా పర్యావరణాన్ని రక్షించాలన్నారు. ఈ కార్యక్రమములో డీఈఈ ఇంజనీర్ సుధర్శనం రఘు, డిఆర్సిసి కన్సల్టెంట్ కార్తీక్, మహిళా స్వశక్తి సంఘాలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్ల పనులు ప్రారంభం



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి25(జనంసాక్షి) :** వార్డు పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాలతో 12 ప్రారంభమయ్యాయి అని జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు సకాలంలో అందుబాటులోకి తెస్తానని మాజీ ఎంపిటిసి గోకరి సురేష్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ వార్డు ఇందిరమ్మ కాలనీలో సిసి రోడ్ వర్క్ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో వార్డు పరిధిలో ఇప్పటికే పదులకోట్లతో శరవేగంగా డ్రైనేజీ, సిసి రోడ్లు, వీధిలైట్లు తదితర అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైన నేరుగా తనతో చర్చిస్తే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి అట్టి సమస్యలకు పరిష్కారం చూపుతానని అయిన అన్నారు.ఈ కార్యక్రమంలో చేగూరి రాజు ,కాలనీవాసులు స్వామి, ప్రకాష్ గోవిందు, నాయక్, వెంకటేష్, సురేష్ నాయక్, రవినాయక్, సిద్దేశ్వర్ గౌడ్, రవికుమార్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

# ఫ్యాన్సీ నెంబర్ కోసం4.55 లక్షలు

## జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** వికారాబాద్ జిల్లాలోని పరిగి యూనిట్ కార్యాలయం నందు ఆన్ లైన్లో నిర్వహించిన వేలం పాటలో ' 9999 ' నంబర్కి ఈ సారి భారీ ధర పలికింది ఈ వేలం పాటలో '9999 ' నంబర్ కి గిరిజపురం మాధవ రెడ్డి 4,55,450 (నాలుగు లక్షల యాబై ఐదు వేల నాలుగు వందల యాబై) రూపాయల కి వేలం పాట ద్వారా నంబర్ ను దక్కించుకున్నట్లు జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. కొత్త సిరీస్ ప్రారంభం కావడంతో ఈ సారి పరిగి యూనిట్ కార్యాలయంకు 7,17,149 రూపాయల భారి ఆదాయం లభించినట్లు ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# రెండవ రోజు కీసర బ్రహ్మోత్సవాలు



**కీసర, ఫిబ్రవరి 25(జనం సాక్షి):** కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం రెండవ రోజు వైభవంగా నిర్వహించారు. రెండవరోజు వేద పండితులు రుద్రస్వాహాకర హెూమము, జ్వాలార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలో భాగంగా మంగళవారం ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి తహసీల్దార్ అశోక్ కుమార్ తో కలిసి స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ చైర్మన్ నారాయణ శర్మ, ఈవో కట్ట సుధాకర్ రెడ్డిలు శాలువాతో సన్మానించారు. వేద పండితుల ఆశీర్వచనంతో తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్యు లైన్లను పరిశీలించారు. పారిశుధ్య సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడు దుర్గాప్రసాద్ గౌడ్, ఆలయ మాజీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా ఓరియెంటేషన్ ప్రోగ్రాం

**హయత్ నగర్, ఫిబ్రవరి 25 జనం సాక్షి :** చంపాపేటలోని మంద యాదవరెడ్డి పంక్షన్ హాలులో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (బిఎస్ఎంఏటి) సరూర్ నగర్ మండలం ఆధ్వర్యంలో యువ జూనియర్ కళాశాలల సహకారంలో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా ఓరియెంటేషన్ ప్రోగ్రాము ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోటివేషనల్ స్పీకర్, బిజినెస్ అండ్ లైఫ్ కోచ్ వేణు కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థు లందరిలో తన మోటివేషనల్ స్పీచెస్ ద్వారా వారికీ పరీక్షల పట్లు ఉన్న భయాన్ని తొలగించారు. తల్లిదండ్రులు, గురువులు, సమాజం పట్ల విద్యార్థుల ప్రవర్తన విషయంలో కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలను ప్రశాంతంగా, తొందరపాటు లేకుండా వ్రాయాలని వారు సూచించారు. యువ జూనియర్ కళాశాలల డైరెక్టర్, నంది కంటి భాస్కర్ మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత ఎలాంటి కోర్సులు చేస్తే మీ కెరియర్ ఎలా ఉంటుంది అనే విషయాలను తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం వారు నిర్వహించే నేషనల్ డిఫెన్స్ అకాడమీ పరీక్షల ద్వారా వాయు సేన, నావిక, ఆర్మీ దళాలలో చేరడానికి అవకాశం




ఉంటుందన్నారు. విద్యార్థులు ఇంటర్మీడియట్‌తో పాటు డిఫెన్స్‌లోకి పోవడానికి సందేహాలను, సలహాలను సూచించారు. ఈ కార్యక్రమం లో బిఎస్ఎంఏటి సరూర్ నగర్ మండల అధ్యక్షులు శ్రీపతి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి బి దేవేందర్ గౌడ్, కోశాధికారి, టి మధుసూదన్ రెడ్డి, యువ కళాశాల పిన్సిపల్స్ వోడ్నాల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డీ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాట్లు పూర్తి



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి25(జనం సాక్షి) :** మణికొండ మున్సిపాలిటీ లోని మణికొండ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో రేపు మహాశివరాత్రి సందర్భంగా సోమవారం నుంచి ఆలయంలో అన్ని ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ సి. రాజేందర్ గౌడ్, అధ్యక్షుడు కె నరేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా ఆలయం ముస్తాబవుతుంది. ఆలయంలో ఉపవాస దీక్ష చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి యాలాల నరేష్, కోశాధికారి ఎం. రాఘవరెడ్డి ఎం. సురేందర్ రెడ్డి, రవి కాంత్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.



## తింసాన్ పల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**పెద్దేముల్ ఫిబ్రవరి 25(జనం సాక్షి) :** గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళ వారం, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎండి.అనిఫ్. ప్రధాన కార్యదర్శి బుద్ధారం నాగేష్,ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తింసాన్ పల్లిలో రూ. 3 లక్షల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కృషి చేస్తున్నానని అన్నారు.అలాగే తాండూర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకులు అని కొనియాడారు కార్యక్రమంలో పాల్గొన్నవారు గొల్ల వెంకటయ్య. గుడిసె శ్రీనివాస్. సత్య వర్ధన్ రెడ్డి.రమేష్. నాగప్ప.ఆఫీస్. ఏఈ వినోద్ కుమార్. గ్యాంగ్ మెన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి

- **షాబాద్ పి ఆర్ ఆర్ స్టేడియంలో పోటీలను**
- **పారంభించిన మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి**

**షాబాద్,25 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ యువనేత షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలోని పిఆర్ఆర్ స్టేడియంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గత 35 సంవత్సరాలుగా తమ తండ్రి దివంగత నేత పట్నం రాజేందర్ రెడ్డి స్మారకార్థం వర్ధంతి సందర్భంగా షాబాద్‌లో ప్రతి సంవత్సరం క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుండి ఎదిగి జిల్లాస్థాయి అలాగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో గుర్తింపు దిశగా ఎదగాలని ఆకాంక్షించారు.



గడిచిన కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో క్రీడా మైదానాలను నిర్మించి క్రీడాకారులలో వారి నైపుణ్యాన్ని వెలికి తీసాయి అన్నారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గూడూరు నర్సింగ్ రావ్, పార్టీ సీనియర్ నాయకులు జడల రాజేందర్ గౌడ్, నక్క శ్రీనివాస్ గౌడ్, పొన్న నరసింహారెడ్డి, కల్వకోల్ వెంకట్ యాదవ్, మధుకర్ రెడ్డి, ముక్రం ఖాన్, ఆరె సత్యం, కావలి కృష్ణ, నిర్వాహకులు మహేష్ యాదవ్, శ్రీరామ్ రెడ్డి, రమేష్ యాదవ్, ధనుంజయ్ పాల్గొన్నారు.

## కళా సిల్క్ చేనేత వస్త్ర ప్రదర్శన

**హబ్సిగూడ (జనంసాక్షి ):** హబ్సిగూడ లోని ఐఐసిటి స్టాఫ్ క్లబ్బులో కళా సిల్క్ మెగా హ్యాండ్లూమ్ ఎక్స్పో ఎంతో ఆకట్టుకుంటుంది. ఈ ప్రదర్శనలో సాంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత వస్త్రాలతో వివిధ రకాల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. అనేక రకాల చీరలు డ్రెస్ మెటీరియల్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రదర్శన మార్చి 10వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకు వికాస్ జైన్ తెలిపారు.



సమ్మర్ స్పెషల్ కాటన్ వస్త్రాలు ఈ ఎగ్జిబిషన్ లో ప్రత్యేక మన్నారు.



## స్టాండింగ్ కమిటి మెంబర్ బొంతు శ్రీదేవియాదవ్‌ను సన్మానం

**కాప్రా ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలుగా జీహెచ్ఎంసి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సతీమణి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పండాల శివకుమార్ గౌడ్ చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవు ను రెడ్డికాలనీలోని ఆమె నివాసంలో మార్యదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిక్షరిస్తూ అందరికి అందుబాటులో ఉండే బొంతు శ్రీదేవియాదవ్ ను స్టాండింగ్ కమిటి మెంబర్ నియమించడం అభినందనీయమని శివకుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మర్కెట్ కమిటి డైరెక్టర్ నాగిళ్ల బాల్రెడ్డి, నాయకులు నారెడ్డి రాజేశ్వర్రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్, గోపాల్ యాదవ్, వేనుగంటి విజయ్ కుమార్, ,బత్తిని పరుశరాంగౌడ్ పాల్గొన్నారు.

## బొంరాస్ పేట మండల నూతన పంచాయతీ అధికారిగా బి.రవి



**బొంరాస్ పేట, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** మండల నూతన పంచాయతీ అధికారిగా రవి బాధ్యతలు చేపట్టారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలం నుండి బదిలీపై రావడం జరిగింది. ఇక్కడ గతంలో ఎంపీఓగా పనిచేసిన మహేష్ కుమార్ ఇటీవల దుద్యాల ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టడంతో రేగడి మైలారం సీనియర్ పంచాయతీ కార్యదర్శి నాగరాజును ఇన్చార్జ్ పంచాయతీ అధికారిగా నియమించారు. ఎంపీడీవో వెంకన్ గౌడ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఘనంగా శాలువాతో నూతన ఎంపీఓను సన్మానించారు.

## పెద్దకంచె భూములకు న్యాయ పరిష్కారం చూపండి

### అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డికి వజ్రేశ్యాదవ్ వినతి



**బోడుప్పల్-జనంసాక్షి :** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద కంచె భూముల సమస్యకు పరిష్కారం చూపి దళితులకుటుంబాలకు న్యాయం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్ మంగళవారం ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ సుదర్శన్రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఆయన మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ సీనియర్ నేత చీరాల నర్సింహ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రాపోలు ఉపేందర్ లతో కలసి అడ్వకేట్ జనరల్ను కలిశారు. ఈ సందర్భంగా వజ్రేశ్ యాదవ్ దీర్ఘకాలంగా బోడుప్పల్ సర్వే నంబర్ 63బై2 నుంచి 25 వరకు ఉన్న సుమారు మూడు వందల ఎకరాలకు పైగా ఉన్న పెద్దకంచె భూముల సేకరణ సమస్యను తక్షణమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. న్యాయస్థానంలో ఉన్న పెద్దకంచె భూముల సమస్యను పరిష్కరించి వందలాది మంది దళితులకు తగిన న్యాయం చేయాలని కోరారు.

## కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం



**కాప్రా, ఫిబ్రవరి 25 (జనం సాక్షి ) :** ఏఎస్రావునగర్ డివిజన్ కమలనగర్ కాలనీలోని శ్రీసహస్రలింగేశ్వర స్వామి ఆలయంలో పవిత్ర మహాశివరాత్రి పర్వ దినాన్ని పూరస్కరించుకుని మంగళ వారం శివపార్వతుల కళ్యాణాన్ని ఆలయ అధికారులు, పూజారులు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి చైర్మాన్ పెద్ది నాగరాజు గుప్తా ఆలయ కమిటి సభ్యులతో కలసి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర శివపార్వతుల కళ్యాణంలో పాల్గొనడం అదృష్టంగా భవిస్తున్ననని తెలిపారు. అనంతనరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారి చింతకంటి శ్రీనివాసరావు, అర్చకులు గౌరిపట్ల సురేష్ శర్మ, జోషిదిలీవశర్మ, శంకరయ్యచారీ, రామాచార్యులు, ఆలయ కమిటి సభ్యులు నుంకు శ్రీకాంత్రెడ్డి, భూపాల్ రెడ్డి లింగం, ప్రవీన్ కుమార్, నర్సింహ్మా, అరుణ్ కుమార్ ప్రకాష్, భవాని, ఉదయ్ కుమార్ రెడ్డి, వెంకట్ రావు ,శివ, విష్ణు, మురళీవంతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతున్నాయి

**మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి**

**మోమిన్ పేట ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం మోమిన్ పేట మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో 10 లక్షలు ఎమ్మెల్యే స్పెషల్ గ్రాంట్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో గ్రామాల అభివృద్ధి కొంటుపడిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు గ్రామాల అభివృద్ధి అంతర్గత రోడ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలుపలుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో



మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శులు ఈ వెంకటేశం మాణయ్య మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోసిగి సురేందర్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్ ఫీల్డ్ అసిస్టెంట్ బుచ్చయ్య మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తలకొండపల్లిలో 60 అడుగుల శివుడి విగ్రహం

- **మహాశివరాత్రి రోజున ఆవిష్కరణ**
- **సుమారు రూ,2 కోట్లతో ఆలయ నిర్మాణాన్ని చేపట్టిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**
- **హిమాలయాలలోని నాగసాధువులచే పరమశివుని ప్రాణ ప్రతిష్ట**



తలకొండపల్లి ఫిబ్రవరి 25(జనంసాక్షి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి గుట్టపై ఉన్న గుహలలో కొలువైన పరమశివుడు పురాతన ఆలయాన్ని రూ,2 కోట్లతో నిర్మించిన శివాలయాన్ని ఈనెల 26న ప్రారంభిస్తున్నట్లు ఉప్పల చారి టేబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల మంజుల వెంకటేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సకల చరాచర జీవకోటికి ఆది ఆయనే.అంతము ఆయనే,శివుడి ఆజ్ఞ లేకపోతే చీమైనా కుట్టదని పరమేశ్వరుడి భక్తులు విశ్వసిస్తారు.అందుకే ఆ ముక్కంటి అనుగ్రహం కోసం నిత్య పూజలతో తరిస్తారు.మహాశివరాత్రి రోజు శివ భక్తులకు అత్యంత ప్రీతి పాత్రమైన రోజున తలకొండపల్లి మండల కేంద్రం నుండి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి కొండపై వెలసిన పురాతనమైన ఆలయాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శివానుగ్రహంతో సుమారు రూ,2 కోట్లతో నిర్మించిన 60 అడుగుల శివుడి విగ్రహం,శివాలయాన్ని ఫిబ్రవరి 26,న నాగ సాధువులచే ఆవిష్కరించి ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు.నాకు జన్మనిచ్చిన తలకొండపల్లి గడ్డకు,చిరస్థాయిగా గుర్తుండిపోయే కార్యక్రమాలను చేపట్టాలనే ఉద్దేశంతో తాను సంపాదించిన సంపాదనతో గత 2 సంవత్సరాల క్రితం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సుమారు 4 కోట్లతో నిర్మించి ప్రజలకు అంకితం చేశారు,మళ్లీ ఇదే ప్రాంగణంలో రెండు కోట్లతో భారీ శివుని విగ్రహంతో పాటు ఆలయాన్ని నిర్మించి నట్లు పేర్కొన్నారు.ఈ దైవ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు,ప్రజా ప్రతినిధులు నాయకులు,శివ భక్తులు దైవ సంకల్పంతో పాల్గొని శివానుగ్రహాన్ని ప్రతి ఒక్కరు పొందాలని కోరారు.

## కాకర్లగండితండాలో బీపీ, షుగర్, టీబీ పరీక్షలు

**బొంరాస్ పేట, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** మండల పరిధిలోని కాకర్లగండితండాలో మంగళవారం ఎన్సిడి ప్రోగ్రాం ద్వారా ప్రజలకు బీపీ,షుగర్,టీబి పరీక్షలు ఏర్పుమళ్ళ పల్లె దవాఖాన వైద్యాధికారి అక్షయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పుష్పలత, ఆశా కార్యకర్తలు సరోజ, నర్సమ్మ, అనురాధ,జగదాంబ, అంగన్వాడి టీచర్ పద్మమ్మ, పాల్గొన్నారు.



# అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇండ్లు

- **ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ**
- **హాజరైన వికారాబాద్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి**



**బొంరాస్ పేట,ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు.మంగళవారం పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపికైన నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి హౌసింగ్ డీఈ చందర్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్,పిఏసిఎస్ చైర్మన్ జయకృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు, పంచాయతీ కార్యదర్శి బసంత్ రెడ్డి, మండల నాయకులు వెంకట్ రాములు గౌడ్, రామచంద్ర రెడ్డి, మల్లేష్, నరసింహ నాయుడు, మల్లికార్జున్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



**చేవెళ్ల, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరు, ఇంద్రారెడ్డినగర్. ఖానాపూర్, రేగడిఘనాపూర్ తదితర గ్రామాల్లో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో బిటీ, సిసి రోడ్లు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం అధికంగా నిధులు మంజూరు చేస్తుందన్నారు. అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్మ సీనియర్ నాయకుడు మల్గారి జనార్ధన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బి రాములు, మాజీ వైస్ చైర్మన్ గిరిధర్రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్లు తిప్పని రాంరెడ్డి, నర్సింలు, డావల్గారి గోపాల్ రెడ్డి, జాంగిర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మల్గారి కార్తీక్ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**నవీన ఆదర్శ హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు**




**కొడంగల్ ,ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలోని నవీన ఆదర్శ హైస్కూల్ లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా విద్యార్థిలే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా పాటలను బోధించారు.జిల్లా కలెక్టర్ శివప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ సెమీనా, డీఈఓ బిలాల్, ఎంఈఓ శ్రీహరి, స్కూల్ ఫౌండర్ శ్రీ హర్షిని, కరెస్పాండెంట్ బిందు, ప్రిన్సిపల్ శివశంకర్, వైస్ ప్రిన్సిపల్ బి.అక్షిత. ఉపాధ్యాయులుగా వైష్ణవి,మహిన్, అక్షర, జస్వంత్ సాయిశ్రీ, నిక్షిత,సంగీత, షబాస్, హనుమంతు, వెంకటేష్, శరత్, హనుమంతు. విద్యార్థులు పాఠాలు బోధించి ఉపన్యాసాలు ఇచ్చారు.స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ విధులు గురించి ఎన్నో నేర్చుకున్నారని తెలియజేశారు.యాజమాన్యం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి.వెంకటయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ డివి.నరేష్ రాజ్ ,వైస్ ప్రిన్సిపల్ సంతోష, ఉపాధ్యాయల బృందం ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చెంగిచర్ల శ్రీసాయి రెసిడెన్సీ కాలనీ విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

- **ట్రాన్స్ కో ఏఈకి వినతిపత్రం అందజేసిన కాలనీ అధ్యక్షులు బజ్జూరి శ్రీనివాసగుప్తా**

**బోడుప్పల్-జనంసాక్షి :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్ల శ్రీసాయి రెసిడెన్సీ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కాలనీ అధ్యక్షులు బజ్జూరి శ్రీనివాస్ గుప్త నేతృత్వంలో పలువురు ప్రతినిధులు ట్రాన్స్ కో ఏఈ సగ్గు హరినాథ్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఇరవై సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ తీగలు తరచు తెగిపోయి కిందపడుతున్నాయని, వీటిని వెంటనే మార్చి కొత్త తీగెలను వేయాలని కోరారు. విద్యుత్ తీగెలు ఎప్పుడుపడితే అప్పుడు తెగి పడిపోతుండటం వల్ల కాలనీ వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారని, పాడైపోయిన తీగెల స్థానంలో కొత్త తీగెలను ఏర్పాటు చేయాలని అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా ఏఈని కోరారు. కాలనీలోని మొదటి రోడ్డు నుంచి చివరి రోడ్డు వరకు విద్యుత్ తీగెలు రెండు, మూడు పొరలతో వేలాడుతున్నాయని. ఏ క్షణమైనా తీగెలు తెగిపడిపోయే ప్రమాదం ఉందని శ్రీనివాస్ గుప్తా ఏఈకి వివరించారు. గతంలో చాలాసార్లు ఈ విషయంపై ఫిర్యాదు చేశామని గుర్తు చేశారు. కాలనీప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ తీగెల సమస్యలపై ఎ ప్రజావాణిలో కూడా విన్నవించామని, అయినా ఇంతవరకు తమ కాలనీ ప్రజల సమస్య పరిష్కారం కాలేదని శ్రీనివాస్



గుప్తా ఏఈ సగ్గుహరినాథ్కు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే తమ కాలనీ వాసుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ తీగెలను పూర్తిగా తొలగించి వాటి స్థానంలో కొత్త తీగెలను అమర్చాలని ఏఈకి విజ్ఞప్తి చేశారు. కాలనీవాసుల విజ్ఞప్తికి స్పందించిన ఏఈ హరినాథ్ త్వరలో కొత్త తీగెలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని కాలనీ అధ్యక్షులు బజ్జూరి శ్రీనివాస్ గుప్త తెలియజేశారు. ఏఈ ని కలిసినవారిలో పీసరి నరేందర్రెడ్డి, మహేందర్రెడ్డి. బాల్రెడ్డి, నాగార్జున రెడ్డి, జెట్టా లింగం. పంతం అజయ్కుమార్, తుమ్మల ప్రభాకర్ రెడ్డి. ఒగ్గు శ్రీకాంత్, కంరంకొండ సతీష్. ఉమామహేశ్వర్రావు, రాజమల్లు తదితరులు ఉన్నారు.

# ... ఇది పరీక్షా సమయం

విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్ , త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులను నడిపించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఒక ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందని ఆయన అన్నారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి పొరపాట్లు జరిగిన విధులు నిర్వహించే అధికారులపై చర్యలు తప్పవని తప్పవని కలెక్టర్ తెలిపారు. త్రాగునీటి సరఫరా లో ఏవైనా ఇబ్బందులుంటే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ వసతి గృహాలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.



త్రాగునీరు, బియ్యం, కూరగాల నాణ్యతను పరిశిలించాలన్నారు. వసతి గృహాలకు ఒకే విధమైన కలర్ వేయించాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరమ్మత్తుల పనులు నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. భవనాల్లో లీకేజ్ లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జాతీయ ఉపాధి హామీ పథకం లో చేపట్టే పనులు, పారిశుధ్య పనులపై కలెక్టర్ ఆరా తీశారు.జిల్లా సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం.శంకర్ నాయక్, డిఈఓ రేణుకాదేవి, డిఆర్డిఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇఇ చల్మారెడ్డి తో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు నైతిక విలువలు నేర్పించాలి

వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సహజ పద్ధతిలో విద్యార్థులకు బోధన చేయాలని పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించాలని అన్నారు. పదవ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు తగిన ప్రోత్సాహకాలను అందజేస్తామని శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ నేర్పుతున్నామని కాప్రా ఎంఈఓ బాపురెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎంఈఓ మురళీకృష్ణ ,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ...స్వచ్ఛమైన హలీం వంటకాన్ని అందించండి

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రాచుర్యం పొందిన హలీం వంటకాన్ని ప్రజలంతా కులాల మతాలకతీతంగా ఆరగిస్తుంటారని, అలాంటి సున్నితమైన అంశాన్ని హలీం వంటకాన్ని తయారు చేసేవారు పలు జాగ్రత్తలను చేపట్టాల్సిన అవసరం ఉందని గ్రేటర్ బల్దియా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ విల్సన్ స్పష్టం చేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోన్ పరిధిలో హలీం కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు అందరితో మంగళవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విల్సన్ మాట్లాడుతూ హలీం వంటకం ఎంతో రుచితో కూడుకొని ఉన్నందున ప్రజలు దానిని ఇష్టంగా ఆరగించడానికి ముందుకు వస్తుంటారని, దీనిని అలుసుగా తీసుకొని ఎవరు పడితే వారు, ఎలా పడితే అలా తయారుచేసి అపరిశుభ్రతను, అనారోగ్యాన్ని పెంపొందింప చేస్తామంటే చూస్తూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు రోజా విడిచిన తర్వాత హలీం వంటకాన్ని ఎక్కువగా తీసుకుంటుంటారని, దీన్ని అవకాశంగా భావించి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అడ్డగోలుగా వండి వడ్డిస్తామంటే తప్పకుండా చర్యలు ఉంటాయని అధికారులు పునరుద్ఘాటించారు. పరిశుభ్రమైన వాతావరణం, పదార్థాల సమీకరణలో నాణ్యత, హలీం వంట లో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయా హలీం సెంటర్ల నిర్వాహకులకు సూచించారు. రంజాన్ మాసం మొత్తం హలీం కేంద్రాలు భారీగా ఏర్పాటవుతాయని, హలీం నిర్వాహకులు నిబంధనలకు లోబడి ముందుకు వస్తేనే ఆయా కేంద్రాలకు అనుమతినివ్వాలని శేరిలింగంపల్లి జోనల్ అధికారులకు డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల పశు వైద్యాధికారి అబ్దుల్ బాసిత్, శేరిలింగంపల్లి జోన్ పరిధి అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, సర్కిల్ వైద్య ఆరోగ్య అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరిని కటాక్షించు తల్లి





- పోలేపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న స్పీకర్
- తండోపతండాలుగా తరలివస్తున్న జనం
- భక్తులతో కిటకిట లాడుతున్న పరిసర ప్రాంతాలు
- ముందు జాగ్రత్త చర్యగా పోలీసు బందోబస్తు

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :**
నీ చల్లని చూపులతో అందరినీ కటాక్షించు తల్లి అంటూ తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. దుద్యాల మండలం పోలేపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతకుముందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కొడంగల్ తాసిల్దార్ విజయ్ కుమార్ పూర్ణకుంభమేళంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆహ్వానించారు. అనంతరం స్పీకర్ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలపై అమ్మవారి కటాక్షం చల్లగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు ఆయనకు అక్షంతలు వేసి ఆశీర్వదించారు. పోలేపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో జనం పోటెత్తారు. పిల్ల పాపలతో సహా కుటుంబ సభ్యులంతా సామూహికంగా వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడకు చేరుకొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. అమ్మవారి జాతర సందర్భంగా వేసవిని దృష్టిలో పెట్టుకొని మంచినీటి కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవడమే కాకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తూ అంబులెన్సను అందుబాటులో ఉంచారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడికి చేరుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ 24 గంటల పాటు నిరంతర నిఘా సాగిస్తుంది. ఉన్నతాధికారులు జాతర నిర్వహణపై పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కిందిస్థాయి అధికారులకు సూచనలు చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులతో పాటు ముఖ్యమైన అధికారులు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న పోలేపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర చూడడానికి భారీగా జనం తరలివస్తున్నారు. మరి కొన్ని రోజులపాటు ఈ జాతర కొనసాగే అవకాశం ఉంది.

## వివాహ వేడుకలో పాల్గొన్న స్పీకర్



**మొయినాబాద్ :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం సురభి ఎవెన్యూ లోని పెద్ద మంగళారం మాజీ సర్పంచ్ చేగూరి రామకృష్ణ గౌడ్ ప్రథమ పుత్రిక వందన డాక్టర్ దినేష్ గౌడ్ తో జరిగిన వివాహ శుభకార్య విందులో గురువారం పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంపై
# లబ్ధిదారులకు అవగాహన సదస్సు

**శంషాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :**
శంషాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామపంచాయతీ లో తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ రంగారెడ్డి జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మున్ని ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై ఇందిరామ లబ్ధిదారులకు అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మున్ని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 400 చదరపు ఫీట్ల్ అవసరమన్నారు. నాలుగు విడతలుగా ఐదు లక్షల నిధులు మంజూరు అవుతాయి.(1) బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు,(2) లెంటల్స్ స్థాయి పూర్తయిన తర్వాత మరో లక్ష మంజూరు అవుతాయి. (3) ఆర్ సి సి పూర్తి అయిన తర్వాత రెండు లక్షల రూపాయలు మంజూరు అవుతాయి. అన్ని అంశాలతో ఇల్లు పూర్తయిన తర్వాత మరో లక్ష మంజూరు అవుతుంది. ఇంటి నిర్మాణానికి పూర్తిగా ఐదు లక్షల రూపాయలు మంజూరు అవుతాయి. ఇల్లు ప్రారంభించే ముందు జియో కోఆర్డినేటర్లను పంచాయతీ కార్యదర్శి తప్పనిసరి చేస్తారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.








# జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీకి ఎన్నికైన వారికి సర్టిఫికేట్లు ప్రధానం

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 25(జనంసాక్షి):**
జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగిన నేపథ్యంలో గెలుపొందిన వారికి సెక్రటరీ సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం సర్టిఫికెట్లను అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు.గెలుపొందిన 15 మందిలో 10 మందికి సర్టిఫికెట్ అందజేశారు. చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత, అక్బర్ బాగ్ కార్పొరేటర్ సయ్యద్ మిన్హా జుద్దీన్, చాంద్రాయణగుట్ట కార్పొరేటర్ అబ్దుల్ వాహాబ్, ఘాన్సీ బజార్ కార్పొరేటర్ ప్రవీణ్ సుల్తానా, దూద్ బౌలి కార్పొరేటర్ మహమ్మద్ సలీమ్, టోలి చౌకి కార్పొరేటర్ డా ఆయేషా హుమేరా, హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ, రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ బురుగడ్డ పుష్ప ఉన్నారు.

# రంజాన్ ఏర్పాట్లపై ప్రత్యేక ఫోకస్

- జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ ఎప్పటికప్పుడు సమీక్ష
- సదుపాయాల కల్పనపై అధికారులకు ఆదేశాలు
- ముస్లీం మతపెద్దలు, పలు విభాగాధికారులతో సమావేశం





**హైదరాబాద్ (జనంసాక్షి)** : రంజాన్ పండుగ, రంజాన్ ఉపవాస నెల ప్రార్థనలు విజయవంతంగా జరగడానికి కావాల్సిన ఏర్పాట్లపై, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ నియోజకవర్గ మసీదుల పెద్ద మనుషులు, ప్రభుత్వ అధికారులు, పోలీస్, జలమండలి, విద్యుత్, జిహెచ్ఎంసి విభాగం అధికారులు పాల్గొన్నారు.

**చర్చించిన ముఖ్య అంశాలివీ :**

1. సాధారణ శుభ్రతతో పాటు ప్రత్యేక శుభ్రత చేపట్టడం –మసీదుల వద్ద, ఆ పరిసర ప్రాంతాల్లో శుభ్రతను నిరంతరం నిర్వహించాలి.
2. మసీదులకు వెళ్లే మార్గాల శుభ్రత– రహదారుల మరమ్మతులు చేసి, నాణ్యమైన రహదారులను వినియోగదారులకు అందుబాటులో ఉంచాలి. లైన్ మార్కింగ్ (లిమేన్) నిర్వహించాలి.
3. ఇఫ్తార్ తరువాత వ్యర్థాల తొలగింపు– సాయంత్రం ప్రత్యేక శుభ్రత సిబ్బందిని నియమించాలి.
4. ఎంటమాలజీ విభాగం ద్వారా ఫాగింగ్ కార్యక్రమం– దోమలు వంటి సమస్యల నివారణకు ప్రతి రెండో రోజు మసీదుల వద్ద ఫాగింగ్ చేయడం.
5. తిరిగే కుక్కలను తొలగించడం – వీధుల్లో తిరిగే కుక్కల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం.
6. వీధి దీపాల నిర్వహణ –ప్రతి వీధిలో పని చేసే వీధి దీపాలను అందుబాటులో ఉంచాలి.
7. విద్యుత్ సరఫరా – రంజాన్ మాసంలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా.
8. తాగునీటి సరఫరా –ఎలాంటి అంతరాయం లేకుండా తాగునీటిని నిరంతరం అందుబాటులో ఉంచాలి.
9. డ్రైనేజ్ సమస్యల పరిష్కారం – ఎటువంటి నికరాలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ.

అదనపు చర్యలు: ప్రత్యేక పండుగ బజార్ల ఏర్పాటు: పండుగకు సంబంధించి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పండుగ బజార్లకు అనుమతి ఇవ్వడం.

ట్రాఫిక్ మేనేజ్‌మెంట్: మసీదుల సమీపంలో ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్ తో ప్రత్యేక చర్యలు చేపట్టడం.

ఆరోగ్య శాఖ సహకారం: రంజాన్ మాసంలో శుభ్రతకు సంబంధించి జిహెచ్ఎంసితోపాటు ఆరోగ్య శాఖ కూడా సంయుక్తంగా పని చేయడం.

డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, "రంజాన్ మాసం ప్రతి ముస్లిం సోదరులకు పవిత్రమైనది. ఈ నెలలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, జిహెచ్ఎంసి సమన్వయంతో అన్ని అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇస్తున్నాం. మసీదుల వద్ద శుభ్రత, రహదారుల నిర్వహణ, వ్యర్థాల తొలగింపు, తాగునీటి సరఫరా వంటి అంశాలను ప్రాధాన్యతగా పరిగణించి నిబద్ధతతో పని చేస్తాం" అని తెలిపారు. ఆమె మునుపటి రంజాన్ అనుభవాలను ప్రస్తావిస్తూ, "గతంలో జరిగిన మంచి కార్యక్రమాలను కొనసాగిస్తూనే, ఈ సారి మరింత మెరుగైన సేవలతో ప్రజల సంక్షేమం కోసం ప్రయత్నిస్తాం. మసీదులకు వెళ్లే మార్గాలు సులభంగా ఉండేలా చూడటం, రాత్రి వేళల్లో వీధి దీపాలను సక్రమంగా వెలిగించటం, అలాగే దోమల సమస్యలను నివారించే ఫాగింగ్ కార్యక్రమాలను జాగ్రత్తగా నిర్వహిస్తాం" అని స్పష్టం చేశారు. అలాగే, డిప్యూటీ మేయర్ గారు అన్ని శాఖల అధికారులను విజ్ఞప్తి చేస్తూ, "ప్రజల అవసరాలను పటిష్టంగా పరిశీలించి, రంజాన్ మాసానికి తగిన ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయండి. ఈ పవిత్ర మాసంలో ప్రతి ఒక్కరికీ శాంతి, సౌభ్రాతృత్వం కలగాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. ఆమె చివరిగా ప్రజల సహకారం కోరుతూ, "ప్రజలు తమ సూచనలు, అవసరాలను మా దృష్టికి తీసుకురావచ్చు. మేము వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తాం" అని తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు, మసీదుల పెద్ద మనుషులు రంజాన్ పండుగ సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# మండలిలో టీచర్, నిరుద్యోగుల గొంతుకగా నిలిచా

### ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన కెసిఆర్
### రేవంత్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలిచింది
### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్య

**జగిత్యాల,ఫిబ్రవరి25(జనంసాక్షి)** :ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు తరపున మండలిలో ప్రశ్నించే గొంతుగా అందరి సమస్యలు చర్చకు తీసుకు వచ్చానని ఎమ్మెల్సీగా పదవి ముగిసి జీవన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీగా నా బాధ్యత కర్తవ్యం నెరవేర్చిన సంతృప్తి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. శాసన మండలిలో కాంగ్రెస్ పార్టీ ఏకైక సభ్యుడిగా అత్యధిక సమయాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. 2019 కు ముందు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కోసం బరిలో నిలిస్తే రాజకీయాలకు అతీతంగా అండగా నిలిచారని, అని, సిట్టింగ్ ఎమ్మెల్సీ గా మళ్ళీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని భావించడం సహజమని, అసెంబ్లీ ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆశించిన ఫలితం పొందలేదు , ఎంపీ ఎన్నికల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి బీజేపీ గెలుపొందడం నిరాశ కు గురిచేయడంతో ఎమ్మెల్సీ గా పోటీ చేసేందుకు ఆసక్తి చూపలేదన్నారు. ఉత్తర తెలంగాణ విద్యా వేత్త నరేందర్ రెడ్డి.. పరిచయం అవరసం లేని వ్యక్తి అని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనలో అర్హత కల్పించడంలో లక్ష మందిని తీర్చిదిద్దిన ఘనత నరేందర్ రెడ్డి కి దక్కుతుందన్నారు. తెలంగాణ ఉద్యమం నిధులు, నీళ్ళు, నియామకాల కోసం కొనసాగిందని, ఉద్యమ సారథిగా కేసీఆర్ కు రెండుసార్లు అవకాశం ఇస్తే ఉద్యోగాలు కల్పించడంలో కేసీఆర్ విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. నిరుద్యోగులు మార్పులు కోరడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఒక సంవత్సర కాలంలో 56 వేల ఉద్యోగాలు కల్పించామన్నారు. మూడేళ్ళలో 50వేల ఉద్యోగాలు భర్తీ చేసినం అని ప్రచారం చేసుకున్నారని, సీఎం రేవంత్ రెడ్డి పాలనలో దేశంలో ఎక్కడ లేని విధంగా ఉద్యోగాలు భర్తీ చేశారన్నారు. 2008 డీఎస్సీ కోర్టు ఉత్తర్వులు వచ్చిన గత ప్రభుత్వం అమలు చేయలేదని, ఉద్యోగాల ఖాళీల భర్తీ కి అనుగుణంగా ఉద్యోగాలు భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించామన్నారు జీవన్ రెడ్డి. అంతేకాకుండా.. స్వయం ఉపాధి తో పాటు ఉద్యోగాల కల్పనలో భాగంగా ఉద్యోగాల నైపుణ్య పెంపు కోసం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు.. ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ప్రశ్నించే గొంతుగ మారిన. పట్టభద్రులకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తారని నరేందర్ రెడ్డి అవవకాశం కల్పించారు. నరేందర్ రెడ్డి గెలుపు కోసం అందరూ కృషి చేయాలి. నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. అనంతరం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ హైకమండ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బలపరిచిన నరేందర్ రెడ్డి గెలుపు కోసం సమష్టిగా కృషి చేయాలి. యువతను ఆదుకునేందుకు నరేంద్ర మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నిరుద్యోగులకు ఇచ్చిన మాట మరిచింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 56 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినం. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నియామక ఉత్తర్వులు అందజేశారు. గతంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు వేతనం ఇవ్వడంలో జాప్యం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటో తారీఖు నాడు వేతనాలు ఇస్తున్నాం. పట్టభద్రులు రాజకీయాలకు అతీతంగా జీవన్ రెడ్డి నీ గెలిపించారు అని గుర్తు చేశారు. బీ ఆర్ ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టి, పట్టభద్రుల పక్షాన నిలిచారు. జీవన్ రెడ్డి స్థానంలో నరేందర్ రెడ్డి కి పట్టభద్రుల ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించిన నేపథ్యంలో కరీంనగర్ ముద్దు బిడ్డ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని' పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.